విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


## ధైర్యానికి ప్రతిరూపం చత్రపతి శివాజీ...



**–హిందూ వాహిని నాయకులు గీస ఆనంద్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 19(మన వార్త జిల్లా ప్రతినిధి)**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక హనుమాన్ వాడ శ్రీ లక్ష్మీ నారాయణ గుడి నుండి చత్రపతి శివాజీ శోభాయాత్ర ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా నలగొండ చౌరస్తా శివాజీ విగ్రహం వద్దకు కొనసాగింది. ఈ సందర్భంగా హిందూ వాహిని జిల్లా నాయకులు గీసా ఆనంద్ మాట్లాడుతూ ఛత్రపతీ శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం , ధర్మస్థాపన కోసం తాను ఎంతో పోరాటం చేశారు. శివాజీ జయంతి కేవలం ఒక ఉత్సవమే కాదు , భారతీయ సంస్కృతి , ఆత్మగౌరవం ధైర్యానికి ప్రతీక. ఆయన జీవిత స్ఫూర్తిని నేటి తరానికి అందించడమే నిజమైన జయంతి, నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు..


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 20 జనవరి 2025 పేజీలు : 6 వేల : 2.00


## ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

**–కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**

**వేములవాడ, ఫిబ్రవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**



విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూమ్, డార్మెట్రీ, తరగతి గదులు, మెనూ చార్ట్ పరిశీలించి, ఆహార పదార్థాలను సిద్ధం చేస్తుండగా, నాణ్యతను పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తయింది అనే వివరాలను ఆరా తీశారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని సూచించారు.అనంతరం శాత్రాజుపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల, అంగన్వాడీలో మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనుమతి పత్రాలతో ఇసుక తరలించాలి.ప్రభుత్వ ఇసుక రీచ్ ల నుంచి అన్ని పత్రాలను వెంట పెట్టుకొని ఇసుకను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ లో ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను ఆపి వే బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో తహసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న యాదగిరిగుట్టకు సీఎం రాక...



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ నెల 23న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవమునకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నందున పకడ్బందీగా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం రోజు యాదగిరిగుట్ట దేవస్థాన కార్యాలయంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ హనుమంత రావు , అడిషనల్ డి సి పి లక్ష్మీనారాయణ , ఆలయ ఈ. ఓ భాస్కరరావు , సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ నెల 23 వ తేదీన నిర్వహించే



స్వామివారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతున్న నేపథ్యంలో పూర్తి భద్రత కల్పించాలని పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. భోజన వసతి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు కేటాయించిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వి ఐ పి , వివిఐపి లను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి రోజు వివిధ ప్రాంతాల నుండి దేవాలయానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని , దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రత ఏర్పాట్లు , భక్తులకు అవసరమైన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ , ప్రోటోకాల్ ప్రకారంగా అన్ని ఏర్పాట్లు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూసుకోవాలని , ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి , క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. 23వ తేదీన జరిగే మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈ ఓ శోభారాణి , భువనగిరి , చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , ఏ సి పి రమేష్ , మండల తహసీల్దార్ లు , ఎంపీడీవో లు , మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## హిందూ వాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో హిందూ వాహిని జిల్లా , పట్టణ శాఖ ఆధ్వర్యంలో హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని శోభాయాత్రను భువనగిరి పట్టణంలో బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర స్థానిక హనుమాన్ వాడ శ్రీ లక్ష్మీనారాయణ గుడి నుండి ప్రారంభమై భువనగిరి పుర వీధుల్లో తిరుగుతూ నల్లగొండ చౌరస్తా శివాజీ విగ్రహం వరకు శోభాయాత్ర జరిగింది. శోభాయాత్రలో హిందూ వాహిని ప్రాంత సంఘటన మంత్రి యాదిరెడ్డి , ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ్ ప్రచారక్ సత్యం జి , హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు కడారి శివ , జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు , రామగోని భాను , యువ వాహిని జిల్లా ప్రముక్ రావుల మహేష్ , పట్టణ అధ్యక్షులు ఉదరి రాం రాజ్ , ఉపాధ్యక్షులు ఉడుతల భరత్ , హేమంత్ , సాయి గణేష్ , పవన్ , వివిధ శేత్ర కార్యకర్తలు , వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి...



**–పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో బుధవారం రోజు ఉదయం శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో కాలనీ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తెలంగాణ ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్...




**గంభీరావుపేట ఫిబ్రవరి 19 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పి వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## స్వర్ణగిరీశున్ని పాదాలను స్పర్శించిన సూర్య కిరణాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో నేటి నుండి తొమ్మిది రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. అందులో భాగంగా బుధవారం మొదటి రోజు బ్రహ్మోత్సవాలకు నాందిగా ఉత్సవారంభస్నపనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో ప్రధాన ఉప ఆలయాలలో పాటు పరివార దేవతలకు నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం 5:30 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుగంధ భరితమైన పుష్ప మాలలను పట్టు పితంబరములను మేళతాళాల మంగళ ధ్వనుల మధ్య తీసుకోని వచ్చి శ్రీ స్వామి వారికి తోమాల సేవ మరియు మేల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అద్భుత ఘట్టం సంతరించుకుంది.ప్రత్యక్ష స్వరూపమైన సూర్య భగవానుని సూర్యకిరణాలు ఉదయాన్నే స్వామివారి పాదాలపై పడడం ఎంతో విశిష్టతను కలగజేసిందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు అన్నారు. స్వామివారి సూర్య కిరణాలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాలపై పడడాన్ని భగవత్ కృపగా ఆయన తెలిపారు. స్వామి వారి దివ్య క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఆలయంలో అష్టలక్ష్మి మండపం నందు భగవదనుజ్ఞ , సభా పరిషత్ ప్రార్థన విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం మృత్సంగ్రహణం అంకురార్పణ హవనం వైనతేయ పటాధివాసం వైభవోపేతంగా నిర్వహించారు. నేడు స్వర్ణగిరీశున్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

# వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**జహీరాబాద్, ఫిబ్రవరి 19 (మన వార్త):** గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మరణించినట్లు హద్నూర్ ఎస్ఐ చల్లా రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 వ తేది మంగళవారం రాత్రి సుమారు 9 గంటల 30 నిమిషముల సమయంలో హుసేల్లి గ్రామ శివారు చెక్ పోస్ట్ వద్ద దుర్ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో బలమైన గాయాలు తగిలి రక్తస్రావం జరిగిందని, వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి ఆనవాళ్లు తెలిసినవారు హద్నూర్ పోలీస్ స్టేషన్లో కానీ, 8712656769, 8712656732 ఫోన్ నవంబర్లో కానీ సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

# నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ



**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**


**వేములవాడ ఫిబ్రవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** నేటి యువతకు ఆదర్శప్రాయుడు ఛత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని బుధవారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆరేపల్లి గ్రామంలో, రూరల్ మండలం జయవరం, వేములవాడ పట్టణ పరిధిలోని అయ్యోరు పల్లిలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఆనాడు జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధులు చత్రపతి అన్నారు...ఛత్రపతి శివాజీ చిన్న నాటి నుంచి మొదటి గురువు అయిన తల్లి ద్వారా దేశభక్తి, ధైర్యసహాసాలు ప్రజలపై భక్తిభావం పెంపొందించుకున్నాడన్నారు. అంతేకాకుండా విలు విద్యలు,యుద్ద నైపుణ్యాలు, ఆధ్యాత్మిక చింతన,రాజనీతి. సామాజిక సమానత్వంలో శివాజీకి ఎవరూ సాటిరారన్నారు. నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

# మహాశివరాత్రి నేపథ్యంలో ముమ్మర ఏర్పాట్లు...




**వేములవాడ ఫిబ్రవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో మహాశివరాత్రి జాతర నేపథ్యంలో అధికారులు. ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రాంతంలో శివార్చన,ప్రత్యేక క్యూలైన్స్, ధర్మగుండం సమీపంలో అభివృద్ధి పనులు బుధవారం చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య భక్తులకు వేగంగా దర్శనమయ్యే విధంగా కృషి చేస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నారు. అందరి సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. కమాన్స్,గోపురాలకు విద్యుత్ దీపాలు,పార్కింగ్ ఏరియాలో , సైన్ బోర్డ్స్ పనులను ఈఈ రాజేష్ పరిశీలించారు.వారి వెంట డి ఈ మైపాల్ రెడ్డి, ఏ ఈ రామ్ కిషన్ రావు

## వేములవాడ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు...




**వేములవాడ ఫిబ్రవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ హాజరై పిల్లలకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వారి యొక్క శౌర్యం, త్యాగం, పరాక్రమాన్ని చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల యందు నిర్వహించడం పట్ల పిల్లలు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్స్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధును కలిసిన అహ్మదిపుర్ కాంగ్రెస్ నాయకులు



**గజ్వేల్ ఫిబ్రవరి 19, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ నియోజకవర్గ స్థాయి సన్నాహక, ఆత్మీయ సమావేశానికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ విచ్చేసిన సందర్భంగా అహ్మదిపుర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులను నేరుగా కలిసి నరేందర్ రెడ్డికి ఓటు వేసే విధంగా పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాలని, ఇందుకోసం ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో చాడా రామచంద్ర రెడ్డి, అందోల్ నర్సింలు,మంద నర్సింలు, గజ్వేల్ నరేందర్ రెడ్డి ,ఆకుల ప్రభాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి: బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్




**వేములవాడ ఫిబ్రవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** శివాజి మహారాజ్ సిద్ధాంత లలో ప్రతి ఒక్కరూ నడవాలని వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ రాపల్లి శ్రీధర్ అన్నారు. బుధవారం వారి జయంతి ని పురస్కరించుకొని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి మహంకాళి చౌరస్తా లో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కొరకు పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రతాప రామకృష్ణ గారు రేగుల మల్లికార్జున్,, రేగులసంతోష్ బాబు,,సంటి మహేష్,రాజ్ కుమార్, అడ్వకేట్, రేగుల శ్రీకాంత్,,రేణికింది అశోక్,బుర్ర మనీష సగ్గు రాహుల్,, అన్నం నర్సయ్య మామిండ్ల లక్ష్మిన్ , మహిళా అధ్యక్షురాలు రాధిక గారు,,బూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# రాఘవపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేసినటువంటి మహానేత కామ్రేడ్ కాసాని



**–సిపిఎం సీనియర్ నాయకులు కొట్టు రాములు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19( మన వార్త ప్రతినిధి)**
రాఘవపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేసినటువంటి మహానేత మొండికుంట చెరువుని నిర్మించి వందలాది ఎకరాల బీడు భూములను నీళ్లు వచ్చే విధంగా చేసినటువంటి మహనీయుడు కామ్రేడ్ కాసాని అయిలయ్య గారు రాఘవపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కొట్టు రాములు గారు పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం కొట్టు రాములు అధ్యక్షత జరిగిన సంస్మరణ సభలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ రాఘవపురం గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినటువంటి ప్రియతమ నేత కాసాని అయిలయ్య గారి ఈ ప్రాంతంలో దొరల పెత్తనానికి వ్యతిరేకంగా దళితులని గిరిజనులని సమీకరించి ఈ ప్రాంత అభివృద్ధి కృషి చేసినటువంటి వ్యక్తిని ఈ ప్రాంతంలో రైతులు ఇబ్బంది పడతాఉంటే బీడు భూములకు నీళ్లు వచ్చేవిధంగా ఆనాటి ఎంపీ తమ్మినేని వీరభద్రం గారి ఎంపీ నిధులతో మొండికుంట చెరువు నిర్మాణం చేసి వందలాది ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం అయ్యే విధంగా మరి రైతులకు అండగా నిలిచినటువంటి మహా నేతని రాఘవపురం గ్రామంలో సుమారు 50 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పిచ్చి గూడు కల్పించినటువంటి నేతని తన చివరి రక్తం బొట్టు వరకు పేద ప్రజల కోసం పరితపించిన వ్యక్తిని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి రాములు గారు మాట్లాడుతూ ఐలయ్య గారు దళితులను అక్కున చేర్చుకొని ఈ ప్రాంతంలో రాఘవపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిని రాఘవపురం మొండికుంట చెరువు నిర్మాణంలో గాని ఈ ప్రాంతంలో రాఘవపురం గ్రామంలో నాటి ఎంపీ ఎలమంచిలి రాధాకృష్ణమూర్తి గారి నిధులతో మంచినీటి సౌకర్యం కల్పించి గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినాడని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటు అని ఆయన అన్నారు టిఆర్ఎస్ నాయకులు గరిక వెంకటనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి చేసినటువంటి మహానేత కామ్రేడ్ కాసాని ఐలయ్యగారని ఈ ప్రాంత అభివృద్ధితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాల్వంచనించే పాపికొలు దాకా ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి మహానేత కామ్రేడ్ కాసాని గారి మరణం ఈ ప్రాంతానికే కాదు వ్యక్తిగతంగా కూడా తీరని లోటుని ఆయన ఆశయాలను కొనసాగించటం మన ముందున్న కర్తవ్యం అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మద్దెబోయిన గోవర్ధన్ నగేష్.చీఫ్ వెంకన్న దిబందిల అంజమ్మ తగరం రమేష్ సిద్దల నాగరాజు గార్ల రాజు మాధవరావు ముక్తేశ్వరావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మడేలేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ ఫిబ్రవరి 19 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ పట్టణం రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివలింగ సహిత మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారు మాట్లాడుతూ రజకుల ఆరాధ్య దైవం శ్రీ మడేలేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నామినేషన్ వేసిన సందర్భంలో స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇక్కడి నుంచి నామినేషన్ వేయడం జరిగిందన్నారు.. నా గెలుపులో రజకుల పాత్ర విడదీయ రానిదన్నారు.. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్ననీ పేర్కొన్నారు.. గుడి చెరువు, మూల వాగులోకి మురికినీరు చేరకుండా 9 కోట్ల పైచిలుకు నిధులతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు..తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణం ఎన్నికల కోడ్ ముగియగానే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. నిన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలసి మహాశివరాత్రి ఆహ్వానం అందజేసి వేములవాడ ప్రజలు ఎంతో కాలంనుండి ఎదురుచూస్తున్న రోడ్డు వెడల్పు భూసేకరణ కోసం నిధులు విడుదల చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడి పనుల విషయం ఆరా తీయడం జరిగిందని, గత ప్రభుత్వం లాగ పనుల్లో జాప్యం చేయకుండా ఆలయ విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని తెలిపారన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంలో చిత్త శుద్ధితో ఉందన్నారు.గత ప్రభుత్వం లాగా ఆడంబరాలకు పోకుండా రాజన్న భక్తులకు మెరుగైన వసతులు, దర్శనం కల్పించేలా ఆలయ అభివృద్ధి చేపడతామన్నారు.. రానున్న రోజుల్లో వేములవాడ పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.

# నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**–కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు...**

**–కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు...**

**కరీంనగర్ ఫిబ్రవరి 19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాష్ట్రంలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగులకు, గ్రాడ్యుయేట్లకు అపన్న హస్తమందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో దీవించాలని కోరారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీను నిలబెట్టుకునేందుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్ క్యాలెండర్ రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే ఒక రోడ్డు మ్యాప్ ఉండేలా జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను నిలువున ముంచారని, వారిని రోడ్డున పడేశారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో వాడుకొని అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా కేసీఆర్ ఇంట్లో మాత్రం కుటుంబ సభ్యులందరికీ ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు చెబుతున్న మాయమాటలను గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. నిరుద్యోగులకు నిరంతరం నీడలా తోడుగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గ్రాడ్యుయేట్లు గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు. త్వరలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని, ఈ విషయాన్ని గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు గమనించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని రాజేందర్ రావు కోరారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి బాటలు



**–రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందం బహిర్గతం...**

**–గ్రాడ్యుయేట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ...**

**గజ్వేల్ ఫిబ్రవరి 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన రెండు కోట్ల ఉద్యోగాల కల్పన హామీగానే నిలిచిపోగా, ఉత్తర తెలంగాణను కేంద్రంలోని బిజెపి సర్కార్ నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ రంగ, విద్యా రంగ సంస్థలను గుజరాత్, ఉత్తరప్రదేశ్ లకు తరలిస్తుందని గ్రాడ్యుయేట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, సమన్వయకర్త గుత్తా అమిత్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ విమర్శించారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గ స్థాయి సన్నాహక, ఆత్మీయ సమావేశ%శీ% డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి అదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించి సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నిరుద్యోగులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయులు ఎర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం సులువుగా జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మేధావి వర్గానికి చెందిన వారిని ఒప్పించి ఓటు వేయించుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆంక్షా రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు గాడిపల్లి భాస్కర్, కృష్ణ, నాచగిరి మాజీ చైర్మన్లు లక్ష్మా రెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ ఆల్డ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మెదక్ ఆర్యవైశ్య సంఘం జిల్లా చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త, మాజీ ఎంపీపీ మోహన్, నరేందర్, భాస్కర్ రెడ్డి, ఆయా మండలాల బాధ్యులు, నేతలు శ్రీనివాస్ రెడ్డి, లింగా రావు, సందీప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిష్టా గౌడ్, రాములు గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సమీర్, రమేష్ గౌడ్, సుఖేందర్ రెడ్డి బూరెం గణేష్ , సుభాష్ చంద్రబోస్, రేగొండ, మార్కెట్ కమిటీ సభ్యులు, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమగోడ నిర్మాణాన్ని తొలగించే అధికారి లేరా...!

-అక్రమగోడ నిర్మాణానికి చేతులు కలిపి ఆనందం పడుతున్నది ఎవరు...?
-ఆ కాలనీవాసులు గోడు ఎవరికి పట్టదా ...
-నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న సంబంధిత అధికారులు ...



**(బూర్గంపాడు/ మనవార్త, 19, ఫిబ్రవరి, 25)** మొరంపల్లిబంజర్ లో ఓ ఇంటి యజమాని ప్రహరీగోడ అక్రమనిర్మాణంచేస్తూ సిసి రోడ్డుకు ఆనుకొని డ్రైనేజీ స్థలాన్ని కూని చేస్తూ అధికారులకు గ్రామ పెద్దలకు సవాలు విసురుతూ ఈ కాలనీకి నేనే రాజు, నేనే మంత్రి అంటూ వ్యాఖ్యానించడం హాస్యస్పదం. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం ఎలమందల సత్యం వారి కుమారులు డ్రైనేజి స్థలంలో అక్రమగోడ నిర్మిస్తూ ఇటు అధికారులను, అటుగ్రామ పెద్దలను లెక్కచేయకుండా మీకు దిక్కున్నకాడ చెప్పుకోండి అంటూ సవాలు విసురుతున్నట్టు సమాచారం. కాలనీవాసులు సంబంధిత అధికారులను సంప్రదించగా సంబంధిత అధికారులు ఆ యజమానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్టు సమాచారం. డ్రైనేజీ మురికినీరు, డ్రైనేజీ కాలువలో కలవకుండా అడ్డుగా ప్రహరి గోడ నిర్మించడంతో ఆమురికి నీరు మిషన్ భగీరథ పైపుల్లో చేరి త్రాగునీరు కలుషితం కావడంతో ఆ నీరు తాగిన వారికి అనారోగ్య సమస్యలు వ్యాపిస్తున్నట్టు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు చోద్యం చూడటం ఆపి ఆ అక్రమగోడ నిర్మాణాన్ని తొలగించవలసిందిగా కాలనీవాసులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## రవి యాదవ్ అధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మ దిన వేడుకలు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (మన వర్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి లోని బి.ఆర్.ఎస్ పార్టీ మసీదు బండ ఆఫీసులో కూకట్ పల్లి బి.ఆర్.ఎస్ పార్టీ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు ఎం. రవి యాదవ్ అధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో చింతల శ్రీకాంత్ యాదక్, బుయ్య మల్లేష్ గౌడ్,గడ్డం శ్రీను, ప్రభాకర్ గౌడ్,సాయి నందన ముదిరాజ్,గంగాధర్ గౌడ్, శ్రీశైలం యాదవ్,సతీష్ గౌడ్,నవీన్ గౌడ్, మున్నా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## సమాజ సేవ చేయడం గొప్ప విషయం :పి ఏ సి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (మనవార్త ప్రతినిధి)** సమాజ సేవ చేయడం గొప్ప విషయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఏ సి చైర్మన్ అరేకపూడి గాంధీ అన్నారు.హాఫీజ్ పేట్ డివిజన్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్ జనప్రియనగర్ కాలనీ ఫేజ్ 1అండ్ 2 అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు తన స్వంత నిధులు వెచ్చించి కాలనీలో దాదాపు 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఏ సి. చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో కలిసి ప్రారంభించారు. చిన్న వయసులోనే ధాత్రి నాథ్ గౌడ్ చేస్తున్న సేవలు చాలా గొప్పవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఎస్. ఐ. మాణిక్యం, జనప్రియనగర్ ఫేజ్ 1 ప్రెసిడెంట్ జయసూర్య, మల్లికార్జున్, ఫేజ్ 2 ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ సుధాకర్ దాస్, జనప్రియ అపార్టుమెంట్స్ ఫేజ్ -1 ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

### జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ






**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి19(మనవార్త ప్రతినిధి):**జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- మార్చి, 08వ తేదీన శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత పోలీసు ఉన్నతాధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమార్గం" అని తెలిపారు. మార్చి, 08-2025 శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు,సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు,చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ:17.02.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల. జీవన్ గౌడ్, పోలీస్ ఉన్నతాధికారులు షేక్ సలీమా, రవీందర్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**-సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులు, కొత్త చెరువు, రైతు బజార్ పరిశీలన....**

**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి19 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** సిరిసిల్ల పట్టణం నిత్యం స్వచ్ఛతగా పచ్చదనము గా పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు, పాత బస్టాండ్, సంజీవయ్య నగర్, పద్మ నగర్, వెంకంపేట, కార్గిల్ లేక్, కొత్త బస్టాండ్, రైతు బజార్, బైపాస్ రహదారులు, బతుకమ్మ ఘాట్ ను క్షేత్ర స్థాయిలో బుధవారం తనిఖీ చేశారు.సిరిసిల్ల ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్ కు కావాల్సిన మరమ్మత్తులు, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.స్పెషల్ డ్రైవ్ చేపట్టి అన్ని ప్రధాన రహదారులు నిత్యం శుభ్రం చేయించాలని, కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్, నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, చెరువు వద్ద ఉన్న దుకాణాలను పరిశీలించాలని, కొత్త చెరువులోకి, ఇక్కడి నుంచి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సంజీవయ్య జంక్షన్ అభివృద్ధికి డీపీఆర్ తయారు చేయాలని, పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ అడ్వర్టైజ్మెంట్ పన్ను చెల్లించారా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. పన్ను చెల్లించకుండా ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని, పట్టణంలోని అన్ని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలని, లేక్ కు కావాల్సిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షటర్లు అద్దెకు ఇచ్చేందుకు వేలం వేయాలని, రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి, లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు. అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల వెంట, ఆయా ప్రదేశాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు. పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## యువతరం యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..



**గజ్వేల్ ఫిబ్రవరి 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు యువతరం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువతరం యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ అఖండ భారత సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని వెన్నువిరిచిన మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు. మాతృభూమి పై ఉన్న మక్కువ, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీరపుత్రుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్. భారత జాతి వీరత్వానికి ప్రతీక భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు. యువతరానికి పౌరుషాగ్నిని రగిలించే దిక్సూచి. ధైర్యానికి, దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు హిందు ధర్మాన్ని కాపాడిన దురంధరుడు, శత్రువులకు సింహస్వప్నం అయిన శివాజీ మహారాజ్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో యువతరం యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు



**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి19(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ బుధవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు.చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన సీపీ అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సిపి ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని,ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయా అని తప్పనిసరిగా పరిశీలించాలని, నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## 286వ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**-గిరిజన వేషధారణలో బంజార మహిళలతో కలిసి, సంప్రదాయ నృత్యం చేసిన ఎంపీ డా.కడియం కావ్య...**

**వరంగల్ జిల్లా ఫిబ్రవరి19(మనవార్త ప్రతినిధి):** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం, శివుని పల్లి గ్రామంలోని పద్మావతి గార్డెన్స్ లో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, గిరిజన సాంప్రదాయాల ప్రకారం భోగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశ్శీసులతో వారి మార్గదర్శకంలో గిరిజన బంజారాలు అభివృద్ధి చెందాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇచ్చిన మాట ప్రకారం ఏడాది కాలంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అధిస్తామని తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కడియం కుటుంబం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పూర్వీకుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజారా ఉద్యోగులకు సెలవులు ఇచ్చామన్నారు. అన్ని వర్గాలు వైశ్యామ్యాలు లేకుండా కలిసికట్టుగా ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంజారా పూజారులు, నాయకులు, బంజారా మహిళలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సరీ కార్మికులు

### ఐక్య పోరాటాల ఫలితంగా కనీస వేతనాలు అమలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 19 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస వేతనాలను జీవో ప్రకారం చెల్లించుటకు, 8.33 బోనస్ అమలు, సీఎం పీఎఫ్ సౌకర్యం, హాస్పటల్ సౌకర్యం మరియు బ్యాంకు జీతాలు అమలు చేయుటకు నిర్ణయించి మార్చి ఒకటో తేదీ నుండి అమలుకు సర్క్యులర్ విడుదలకు కృషిచేసిన సింగరేణి ఫారెస్టరీ అధికారులకు ఏఐటీయూసీ నాయకులు, నర్సరీ కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం నాడు కొత్తగూడెం సింగరేణి నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి నారు. ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణఫర్ లు పాల్గొని మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో కాంట్రాక్ట్ కార్మికులకు సరైన సౌకర్యాలు లేకుండా,కనీస వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏఐటీయూసీ తో పాటు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని అనేక పోరాటాలు చేసిన ఫలితంగా,అలాగే 2022లో జేఏసీగా 18 రోజులు సమ్మె చేసి చట్టబద్ధమైన ఒప్పందం చేసుకున్న ఫలితంగా నేడు సింగరేణి యాజమాన్యం నర్సరీ కార్మికులకు మార్చి ఒకటో తేదీ నుండి జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించుటకు ఇతర సౌకర్యాలు కల్పించుటకు సర్క్యులర్ ను విడుదల చేశారని తెలిపారు. అందుకు కృషిచేసిన సింగరేణి డైరెక్టర్స్ కు మరియు ప్రత్యేకంగా సింగరేణి ఫారెస్ట్ అధికారులకు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం-%ూ×ఖజ% తో ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి మరియు నర్సరీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ జితేందర్ నాథ్



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ 133 డివిజన్ భరత్ నగర్ కౌకూర్ లో 35 లక్షలతో సిసి రోడ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్. హెచ్ఎంటి కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పార్క్ ఫెన్సింగ్ కొరకు కార్పోరేటర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,శ్రీశైలం, మల్లికార్జున్,శివరాజ్, వెంకటేష్,విష్ణు,దేవా, నవీన్,హరి,నరసింహ, చందు,శ్రీకాంత్,శివ, రాజేష్,దాస్,కొండయ్య, సునీత,హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్



**మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 19 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:**సనాతన ధర్మ పరిరక్షకుడు హిందూ సామ్రాట్, గేర్రిల్లా యోధుడు సర్వ మానవాలికి దికూసుచి భారత దేశా నమరాటా సామ్రాజ్యాన్ని నెలకొల్పి 17 ఏళ్ల చిరు ప్రాయంలో నే యుద్ధం చేసి కోటాలను గెలుస్తూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి వారి దురగా తలకు చమర గీతం పాడిమరాటా విరుడిగా పేరుగాంచిన భారత మాత ముద్దు బిడ్డ, స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్బంగా అందరికి,అణగారిన ప్రజల హక్కుల పోరాట కమి టీ,గద్దర్అభిమానుల సంఘం,జజ్జనకకళా మండలి,తెలంగాణ అంబేద్క ర్ యువజన సంఘాల పక్షాన శతకోటి వందనాలు,శుభాకాంక్షలు.భారత జాతి విరాత్వానికి,పౌరుషానికి,ఆత్మభి మానానికి ప్రతీక.హిందూ స్వరాజ్ స్థాపకుడు,ఉత్తమ వ్యూహకర్త,భారత దేశపు గొప్ప యోధుడు,హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటిన భారత దేశపు ముద్దు బిడ్డ,సోర్యం, పరక్రమం,ధర్మ పాలనకు చిహ్నా మైన మహనీయుడు ఛత్రపతి శివాజీ హిందూ సామ్రాట్ మహాత్మ గాంధీని చంపిన విషయం ప్రపంచనికి చాటి చెప్పిన పాలకులు, శివాజీ కొడుకు సాంబాజీ మహారాజ్ను ముస్లింగా మారకుంటే 40 రోజుల పాటు రోజుకొక శరీర బాగాన్ని ఖండిస్తూ చిత్రహింసలు పెట్టి చంపేసిన చరిత్రని చెప్పడం మర్చిపోయారు.(మన పాఠ్య చరిత్ర పుస్తకాలలో ఎందుకు లేదోఅర్థ మైందా సి.యల్.యాదగిరి, అధ్యక్షులు అన్నారు.

## ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన చత్రపతి శివాజీ మహారాజ్



**గజ్వేల్ ఫిబ్రవరి 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ శత్రువుల గుండెల్లో నిద్రించినట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో జరిగిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంత్యోత్సవాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. మరాఠా యోధులు, కోట్లాదిమంది భారతీయుల ఆరాధ్య దైవంగా నిలిచిన ఆయన అన్ని వర్గాలను ప్రేమించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా మొగలుల రాజ్యంపై దండెత్తిన శివాజీ తన ముఖ్య అనుచరులుగా, ప్రధాన పదవుల్లో ముస్లింలనే నియమించుకోవడం ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. చత్రపతి శివాజీ అన్ని వర్గాల ఆరాధ్య దైవంగా నిలుస్తూ హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తం జేసినట్లు చెప్పారు. భారతీయులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేత సమీర్, శ్రీ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు డెక్కు శ్రీనివాస్ గుప్త, నాయకులు సుభాష్ చంద్రబోస్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాములు గౌడ్, రమేష్ గౌడ్, రాజు గౌడ్, సాంబయ్య గుప్త, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగానికి ఎంపికైన 40 మంది కల్వకుర్తి పట్టణ మహిళలు...



**కల్వకుర్తి ఫిబ్రవరి 19 మన వార్త ప్రతినిధి** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ &టాన్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళలో ద్వారా ఎంపిక చేసిన 50 మంది మహిళలు తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఈరోజు ఇంటర్వ్యూకి హాజరు జరిగింది ,ఈ ఇంటర్వ్యూ ప్రక్రియలో ద్వారా 40 మంది మహిళలు ఉద్యోగం సాధించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు,ఉద్యోగానికి ఎంపికైన మహిళలు శుక్రవారం నుంచి విధులకు హాజరవుతారని తెలిపారు.ఈ సందర్భంగాఉద్యోగాలకు ఎంపికైన మహళలుటాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఐక్యత సభ్యులు ,కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**గజ్వేల్ ఫిబ్రవరి 19, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** బజరంగ్ దళ్ గజ్వేల్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రలో పాల్గొన్న కొత్తపల్లి వెంకటేష్ గౌడ్ , నాయనీ సందీప్, పిడిచడ్ రోడ్ శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన 2వేల మంది సైనికులను 10 వేల మందికి పెంచుకోని సైనిక సంపత్తి ప్రాముఖ్యాన్ని ఆయన గుర్తించడంతోపాటు, తిరుగులేని యుద్ధ వ్యూహాలను అనుసరించడమే శివాజీ అసమాన ప్రతిభకు నిదర్శ నమన్నారు.

## పీవీ విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండజిల్లా ఫిబ్రవరి19(మనవార్త ప్రతినిధి):** దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీవీ విజ్ఞాన కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం, మ్యూజియం, గ్రీనరీ, పెయింటింగ్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, ఆర్ట్ గ్యాలరీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులతో మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.విజ్ఞాన కేంద్రం ఆవరణలో అధికారులు స్థానికులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను నాటారు.ఈ సందర్భంగా డిఆర్డీవో శ్రీను, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, స్థానిక తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, డిఈ ధనరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీలోని మౌలిక వసతులను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హనుమకొండజిల్లా ఫిబ్రవరి19(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ)ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, వంటగది, స్టోర్ రూమ్, తదితర మౌలిక వసతులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.విద్యార్థినులకు వండిన భోజనం, కూరలను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థినులతో మాట్లాడి పాఠశాలలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, శాయంపేట తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రభుత్వాన్ని మరియు ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్ కు గానీ బీఆర్ఎస్ నాయకులకు లేదు



**-రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి - క్యామ రాజేష్.**

**ఫిబ్రవరి 19 మనవార్త ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో చేపడుతున్న రైతుల సంక్షేమ పథకాలపై మరియు అదే విధంగా ఇతర సంక్షేమ పథకాలపై మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బురద జల్లే మాటలు కేటీఆర్ మాట్లాడడం సిగ్గుచేటని యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణ కేంద్రంలో రైతుల పేర్లతో పెట్టిన రైతు దర్నా దీక్ష అని దొంగ దీక్షలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై కేటీఆర్ మాట్లాడటం తప్పుపట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఏమాత్రం న్యాయం చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ అని మోసపూరితమైన హామీతో రెండుసార్లు గద్దెనెక్కి కనీసం ఒక్కసారైనా లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయని ప్రభుత్వం మీ గత ప్రభుత్వమని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్లు అప్పుల రాష్ట్రంగా మార్చారని, ఈ యొక్క అప్పుకు దాదాపు 6000 వేల కోట్లకు పైగా మిత్తి కడుతున్నామని, అయినా సరే మా యొక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే రైతులందరికీ భారతదేశ చరిత్రలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా రైతులందరికీ రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి 12000 రూ ఇస్తున్నామని అన్నారు.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 70 వేల ఉద్యోగాలు మరియు పదిలక్షల ఆరోగ్యశ్రీ బీమా పథకాలను అమలు చేశామని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డులు, ఇద్దరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. ప్రజలందరూ ఈ యొక్క సంక్షేమ పథకాలు వినియోగించుకొని మా ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గ చరిత్రలోనే మా నాయకులు శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గానికి వందల కోట్లు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల మద్దతుతో అన్ని స్థానాలను క్లీన్ స్విప్ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు శాబ్బుద్దీన్, మండల అధ్యక్షులు బోసు రవి, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, సాయి గౌడ్, గంట నరేష్, ఆకాశ్ గౌడ్, రమేష్ నాయక్, మొగిళ్ళ మహేష్, తులసిరాం, శ్రీకాంత్ రెడ్డి, కర్రోల్ల రమేష్, గురిగల్ల రామకృష్ణ, శ్రీకాంత్ మరియు తదితరులు ఉన్నారు.

## సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవమును విజయవంతం చేయాలి



**-ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి...**

**-అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు...**

**ములుగు ఫిబ్రవరి 19 మనవార్త** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా డిఎస్పీ రవీందర్,ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం,హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రామప్పకు వచ్చే అన్ని రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో చోరీలకు పాల్పడుతున్న కిలాడీ దంపతుల అరెస్ట్




**హనుమకొండ ఫిబ్రవరి19(మనవార్త ప్రతినిధి):**రద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకోని మహిళల మెడల్లో బంగారు అభరణాలు చోరీలకు పాల్పడుతున్న భార్యభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. ఈ దంపతులను నుండి సుమారు ఏడు లక్షల యాబ్కె వేల రూపాయల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీని చెందిన భార్య భర్తలు బొంత జ్యోతి (30), బొంత కిషన్ (37) ఇరువురు రోజు వారి కూలీలుగా పనిచేసేవారు.దీని వలన వారికి వచ్చే అదాయం వారి ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో పాటు, కొద్ది కాలంగా ఇరువురికి ఆరోగ్య సమస్యలు ఎదురొవ్వడంతో ఖర్చుల నిమిత్తం పరియచస్తుల వద్ద డబ్బును అప్పుగా తీసుకోవడం జరిగింది. తీసుకున్న అప్పును చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోకపవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి ఒత్తిళ్ళు రావడం ఈ ఘరానా దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్‌ఫారంపై వున్న బస్సు ఎక్కె ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీ చేసేందుకు ఈ దంపతులు సిద్ధపడ్డారు.చోరీలో భాగంగా ఈ ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణీకులు ఎక్కే ద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లోపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా ద్వారంలో నిలబడి వుందే సమయంలో నిందితురాలు అయిన భార్య మహిళ మహిళల మెడల్లోని బంగారు అభరణాలు చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు.ఈ చోరీలపై ఫిర్యాదులు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించడం జరిగింది. బుధవారం రోజున ఉదయం ఈ కిలాడీ దంపతులు చోరీ సోత్తును హనుకొండలోని ఎద్కైనా బంగారు దుకాణంలో అమ్మేందుకు చౌరస్తాకు రావడంతో అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనుమానంతో వారి వద్ద వున్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు వారి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు.ఈ నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, అడ్మిన్ ఎస్.ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్.ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్ళు మహేష్,వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్‌ను ఏసిపి అభినందించారు.

